# అభివృద్ధికి పట్టం..హ్యాట్రిక్ విజయం




మేడ్చల్ రూరల్: మేడ్చల్ మండలంలోని గౌడవెల్లిలో సంబురాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

- మేడ్చల్‌లో బీఆర్ఎస్‌దే ఘన విజయం
- 33,412 ఓట్ల మెజార్టీతో చామకూర మల్లారెడ్డి గెలుపు
- సంబురాల్లో మునిగితేలిన పార్టీ శ్రేణులు
- కాంగ్రెస్ అంచనాలు తారుమారు..



శామీర్‌పేటలో పటాకులు కాల్చి సంబురాలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

**మేడ్చల్, డిసెంబరు 3:** మేడ్చల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఘన విజయం సాధించింది. అంచనాలకు మించి అత్యధిక మెజార్టీ సాధించి, తన పట్టు నిలుపుకుంది. కాంగ్రెస్ విజయం ఖాయమనే అంచనాలను తలకిందులు చేస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి 33419 మెజార్టీ సాధించారు. ఓట్ల కౌంటింగ్ ప్రారంభమైన మొదటి రౌండ్ నుంచి బీఆర్ఎస్ తన ఆధిక్యాన్ని కొనసాగించింది. మొత్తం 21 రౌండ్లలో ఓట్ల లెక్కింపు నిర్వహించగా ప్రతి రౌండ్‌లో బీఆర్ఎస్ ఆధిపత్యాన్ని కొనసాగించింది. మొదటి రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 10814 ఓట్లు రాకగా కాంగ్రెస్‌కు 7901, బీజేపీ 1351 ఓట్లు వచ్చాయి. ఈ రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి సమీప కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌పై 2913 ఆధిక్యం కనబరిచారు. 8,15, 16వ రౌండ్‌లలో మాత్రం వరుసగా 349, 60, 396 ఆధిక్యం తగ్గింది.

### గత ఎన్నికలను విశ్లేషిస్తే ...

తెలంగాణ వచ్చాక మూడు సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే మూడు సార్లు బీఆర్ఎస్ విజయం సాధించింది. 2014 ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 114235 ఓట్లు రాగా 43455 ఓట్ల మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌రెడ్డి గెలిచారు. 2018 ఎన్నికల్లో చామకూర మల్లారెడ్డి బీఆర్ ఎస్ నుంచి బరిలో నిలిచి 167324 ఓట్లతో విజయం సాధించారు. మూడో సారి కూడా బీఆర్ఎస్ విజయం సాధించి తన పట్టు నిలుపుకుంది. చామకూర మల్లారెడ్డి 2014లో ఎంపీగా ఎన్నిక కాగా, 2018, 2023లో మేడ్చల్ ఎమ్మెల్యేగా గెలిచి, ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించారు.



రాంపల్లిలో బీఆర్ఎస్ సంబరాలు పాల్గొన్న చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

### ప్రజల తీర్పును శిరసావహిస్తాం..



ప్రజల తీర్పును శిరసావహిస్తాం. తనను గెలిపించిన మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా. నేను చేసిన అభివృద్ధే నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారు. ప్రజలకు మరింత సేవ చేస్తా.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీలు ప్రజలకు అందేలా చూస్తాం. ప్రజలకు మంచి జరిగేలా చూస్తాం.

**- ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**

### రౌండ్‌ల వారీగా ప్రధాన పార్టీల అభ్యర్థులకు వచ్చిన ఓట్ల వివరాలు

| చామకూర మల్లారెడ్డి (బీఆర్ఎస్) | తోటకూర వజ్రేశ్‌యాదవ్ (కాంగ్రెస్) | సుదర్శన్‌రెడ్డి (బీజేపీ) | ఆధిక్యం (బీఆర్ఎస్) |
|---|---|---|---|
| 1. 10814 | 7901 | 1351 | 2913 |
| 2. 19853 | 14248 | 3705 | 5605 |
| 3. 29298 | 20839 | 5998 | 7459 |
| 4. 38127 | 27994 | 7519 | 10133 |
| 5. 48114 | 35884 | 8887 | 12203 |
| 6. 56435 | 43982 | 10273 | 12513 |
| 7. 64753 | 52023 | 11452 | 12730 |
| 8. 72018 | 59637 | 14144 | 12381 |
| 9. 80456 | 66650 | 17157 | 13806 |
| 10. 89782 | 73995 | 20370 | 15787 |
| 11. 98654 | 80899 | 23168 | 17755 |
| 12. 106353 | 87765 | 25731 | 18588 |
| 13. 115801 | 94328 | 27946 | 21473 |
| 14. 125589 | 102792 | 31121 | 22799 |
| 15. 134749 | 112009 | 34870 | 22739 |
| 16. 143544 | 121029 | 38006 | 22343 |
| 17. 150645 | 127994 | 41325 | 22651 |
| 18. 159405 | 134299 | 44525 | 25106 |
| 19. 169389 | 140527 | 47290 | 29099 |
| 20. 179212 | 147883 | 49435 | 31329 |
| 21. 186017 | 152598 | 50535 | 33419 |



ఎమ్మెల్యేగా గెలుపొందడంతో కీసరగుట్టలోని రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



శామీర్‌పేట మండలం మురహార్‌పల్లిలో..



ఘట్‌కేసర్ రూరల్: కొర్రెములలో సంబురాల్లో భాగంగా మిఠాయిలు పంచుకుంటున్న సర్పంచ్ వెంకటేశ్ గౌడ్ తదితరులు



మేడ్చల్ రూరల్: గౌడవెల్లి గ్రామంలో మిఠాయిలు పంచిపెడుతున్న బీఆర్ఎస్ శ్రేణులు



బోడుప్పల్ అంబేడ్కర్ చౌరస్తాలో సంబరాల్లో పాల్గొన్న మేయర్ బుచ్చిరెడ్డి,డిప్యూటీ మేయర్ లక్ష్మీరవిగౌడ్, పార్టీఅధ్యక్షుడు సంజీవరెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు

# బీఆర్ఎస్ క్లీన్ స్వీప్

- జిల్లాలో గులాబీ రెపరెపలు
- ఐదింటికి ఐదు స్థానాలు విజయం



బీఆర్ఎస్ నాయకులతో విజయోత్సవాన్ని పంచుకుంటున్న చామకూర మల్లారెడ్డి.

**మేడ్చల్, డిసెంబర్3(నమస్తే తెలంగాణ):** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థులకే పట్టం కట్టారు. జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ హవా కొనసాగింది. జిల్లాలోని మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ నియోజకవర్గాల బీఆర్ఎస్ అభ్యర్థులు సమీప ప్రత్యర్థులపై విజయం సాధించి క్వీన్ స్లీప్ చేశారు. ఐదు నియోజకవర్గాలలో అన్ని రౌండ్లలో బీఆర్ఎస్ అభ్యర్థులు అధిపత్యం చూయించారు. జిల్లాలో మేడ్చల్ అభ్యర్థి మంత్రి మల్లారెడ్డి, మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ అభ్యర్థి కేపీ. వివేకానంద్, కూకట్‌పల్లి అభ్యర్థి మాదవరం కృష్టారావు, ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి విజయం సాధించారు. ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థులు భారీగా మెజార్టీలతో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందడం గమనార్హం. మేడ్చల్ అభ్యర్థి మంత్రి మల్లారెడ్డి రెండవ సారి ఎమ్మెల్యేగా గెలుపొందగా కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి అభ్యర్థులు కేపీ. వివేకానంద్, మాధవరం కృష్ణారావు మూడోసారి ఎమ్మెల్యేలుగా గెలుపొందగా మొదటి సారి మల్కాజిగిరి, ఉప్పల్ అభ్యర్థులు మర్రి రాజశేఖర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డిలు మొదటి సారిగా ఎమ్మెల్యేగా గెలుపొందారు.

### గెలుపుతో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు

జిల్లాలోని ఐదుగురు బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులలో అత్యధిక మెజార్టీతో కుత్బుల్లాపూర్ అభ్యర్థి కేపీ. వివేకానంద్ 85 వేల పైచిలుకు మెజార్టీతో గెలుపొందారు. దీంతో జిల్లా అంతటా సంబురాలు చేసుకున్నారు. గెలుపొందిన అభ్యర్థులును నాయకులు, కార్యకర్తలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



ఘట్‌కేసర్ రూరల్: ఎదులాబాద్‌లో సంబురాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు



ఘట్‌కేసర్: పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో పటాకులు కాల్చి సంబరాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు



జవహర్‌నగర్: విజయకేతనం చూపిస్తూ సంతోషం వ్యక్తం చేస్తున్న డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, జిల్లా నాయకులు మేకల అయ్యప్ప



పీర్జాదిగూడ: పీర్జాదిగూడలో సంబరాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు